# ధర్మవ్యాధుడు

**'మంజీర'**

అనేక మతకలహాలు వచ్చాయి. పోయాయి, ఏవో ఉప్పెనలూ వరదలూ వచ్చిపోయినట్లు. రాజకీయ నాయకుల ఉద్బోధలు, ప్రజల ఆవేశాలు, వాటి రక్తపాతాలు తీసుకవచ్చాయి. అలాంటివి వస్తూనే ఉంటాయి.

షేరాలీ యిలాంటిసంఘటనలు తన జీవితంలో చాలాసార్లు ఎదుర్కొన్నాడు. ఆ పరిస్థితులలోను, వాతావరణంలోను ఎలా మసలుకోవాలో అలా మసలుకున్నాడుకూడా.

భారతదేశానికిస్వాతంత్ర్యంతోపాటు పాకిస్తాన్ కూడా వచ్చింది. దేశాన్ని ముక్కలుగా త్రుంచారు.

అదీ చూశాడు.

దానికి సంబంధించిజరిగిన కల్లోలాలు, అమానుష చర్యలుకూడా చూశాడు. తన యింటిపక్కనే అఘోరాయమంగా వినపడే మూలుగులు, వికటాట్టహాసాలు, గర్జనలు. ఏడ్పులు అన్నీ యింటితలుపు బిగించుకుని, వాటి సందులోంచి సన్నంగావిన్నాడు. ప్రశాంతత ఏర్పడ్డాక, తనసోదరులు కలలుగంటూ, ఏదో తెలీని ఆనందం అనుభవిస్తూ, ఉన్నఊరు, కట్టిన యిల్లువదలి, ఎక్కడో ఏదో ఉందనిపోవడం మౌనంగా చూశాడు. తన కన్నకూతురు, అల్లుడువచ్చి సంతోషంతో నిండిన ముఖాలతో, ఎక్కడికో ఎందుకోపోదాం—రమ్మన్నప్పుడు, వాళ్ళ ముఖాల లోకికూడా మూగగా చూశాడు.

తనకు ఎక్కువమాటలు, చాలా చదువు రాకపోవడంవల్ల, వాళ్లని ఏవిధంగాసమన్వయించాలో తెలీక తికమకపడ్డాడు. హృదయంలోని ఆరాటం, బాధ, ఆవేదన, మాటలద్వారా వెళ్ళబుచ్చుకోడాని కవకాశంలేక కళ్ళలో తెలియపర్చాడు. తనకు తెలుసున్న రెండు మాటలుమాత్రం అనగల్గాడు, "ఉన్న ఊరు, కన్నకడుపు వదల్లేనని."

అల్లుడు కోపగించి పెళ్ళాన్ని కసిరి మాట్లాడకుండా మూటముల్లెసర్దుకుని మారుబండికే ప్రయాణమై పోయాడు భార్యతో. నాటికీ నేటికీ అలునికోడవే తెలీదు, ఆరేళ్ళు గడిచినా. వాళ్లువెళ్లిన కొత్తలో ఉత్తరంముక్క వస్తుందేమోనని ప్రతీ ఉదయం పోస్టు జవానుని కనుక్కునేవాడు. శాంతంగా, చల్లగా నవ్వుతూ జవాబిచ్చే ఆ పోస్టుజవాను ముఖంచూచి విచారం కొంత తగించుకునేవాడు. బరువెక్కిన హృదయంతో యింటికి జేరుకునేవాడు.

ఇలా కొంతకాలం జరిగింది. కాలం గడచిన కొద్దీ మామూళ్ళు మారిపోతూంటాయి మనకు తెలీకుండానే. కష్టాల్లో కష్టాలగురించి బాధపడడం, కొంత సుఖంగా కూర్చున్నప్పుడు కూతురునుగురించి బాధపడడం మామూలయింది షేరాలీకి. రోజులు పోనుపోను ఏదో ఎప్పుడో విద్యుల్లతలా మనస్సులో మెరవడం, కొంత కన్నులు చెమ్మగిల్లడం మామూలయింది.

షేరాలీ ఉన్న ఊరు పెద్దదీ కాదు. చిన్నదీ కాదు. రైలుబండి, ఎలక్ట్రిక్ దీపం, టెలిఫోను, తపాలాఫీసు, తారురోడ్డు, రేడియో, గుజరాతీ కొట్లు, మార్వాడీ బజారు, కార్మికులు, కాబూలీవాళ్ళూ ఉన్నారు. తన తండ్రి తాతలనుండి వచ్చే కసాయి పనిని నిర్వర్తిస్తూ గానుగెద్దులా లాక్కొస్తున్నాడు సంసారాన్ని. సంసారంలో ఉన్న సుఖము, జీవితంలో ఉన్న ఆనందం తప్ప మిగతావన్నీ అనుభవిస్తున్నాడు, ఆ రెంటికోసం భగవంతుణ్ణి గురించి తలక్రిందులా తపస్సుచేసే మహామునిలాగ.

తన జాతివాళ్ళు చాలామంది ఆ వూరు ఖాళీ జేశారు. తనొక్కడే ఆ వూరినివదలని కాకిగూడులాంటి తన కొంపలో కాపరం చేస్తున్నాడు. వల్లమాలిన పిల్లలు, పెళ్లాం, తల్లీ, తండ్రీ, బామ్మ తనతోపాటు ఆ సంసార సముద్రంలో పడి కొట్టుకుంటున్నారు. వంశంలో అనుక్రమంగా వచ్చే కసాయివృత్తి తప్ప తన తండ్రి తనకేమీ అప్పగించలేదు.

అవును తన తండ్రికి మాత్రం వేరే ఆస్తి యేం సంక్రమించింది!

ఆ ఆస్తే సణుగూగొణుగూ లేకుండా అంగీకార యుక్తంగా తీసుకున్నాడు; గొర్రెలను, మేకలను పరిశీల కత్తీ, కట్టుమంగాను, అతని ఆస్తి. అలాగే అతని జీవితం గడుస్తూంది. చుట్టుపక్కలవాళ్ళకు యే విధంగానూ, కష్టం కలగజేయకుండా, తన పరిస్థితి, ఉన్న వాతావరణం, గ్రహించి మెలగడం నేర్చుకున్నాడు. ఇరుగు పొరుగులవాళ్ళెవరూ ఇతన్ని, ఇతని కుటుంబాన్ని మతాంతరుడనే భావంతో చూడడం లేదు కూడా. మామూలుగా ఇలాంటి విషయాలన్నీ ఆలోచించడానికి వాళ్లకు తీరుబడి లేదు. అతను కూడా తమలో ఒకడే అయినట్లు తమ తమ పనుల్లో లీనమయ్యేవారు.

షేరాలీ మేకలను చంపడానికి తీసుకపొయ్యేటప్పుడు, అవి జాలిగా పెట్టే అరపులు విన్నప్పుడు మాత్రం, కొందరు అతన్ని నిందిస్తూండేవారు. ఈ నిందలు ఒకటి రెండుసార్లు షేరాలీ విన్నాడు కూడా. ముఖ్యంగా తన యింటికావల కాపురం ఉన్న అదే యింటిపంతులు ఇతని జీవహింసకు చాలా బాధపడేవాడు. మేకల అవస్థ చూచి చాలా జాలిపడేవాడు. షేరాలీకి వినిపించాలనే కాస్త గట్టిగా అన్యాపదేశంగా ఏవో నిందాభాషణాలు విసిరేవాడు. షేరాలీ ఈ గొడవలేం పట్టించుకొనేవాడు గాదు. తన పిల్లల కోసం, కుటుంబంకోసం తనా పని చేయ్యాలి తప్పదు. ఎంతమంది పంతుళ్ళు అరిచినా, అహింసావాదులు గోలచేసినా, మాంసాహారులున్నంతవరకు తనకా పని తప్పదు. అందుకే పంతులెంత అరిచినా యేం ప్రయోజనం లేకపోయేది. పాపం! పంతులు మేకలకోసం కరుణతో తొణికిసలాడిపోయేవాడు!

ఆరోజు షేరాలీ మాంసం అమ్మిన గంప భుజం మీద వేసుకుని సంతనుంచి యింటికి వస్తున్నాడు గతుకులదారంట.

సూర్యుడు చాలా వేడిగా ఉన్నాడు. కోపంతో అగ్గి కురుస్తున్నాడు 'స్టవ్'లోంచి వచ్చే జ్వాలలాగ.

అసలు దారంతా రాళ్ళమయం అవడంవల, చెప్పులులేని షేరాలీ కాళ్ళు ఉడుకెత్తిపోతున్నాయి. ఏదయినా సూదయిన రాయి కాలికి గుచ్చుకున్నప్పుడు మరీ అవస్థపడేవాడు, ఎంత అవస్థపడుతున్నా విసుగుకోకుండా శాంతంగా తలవంచుకు పోతూన్నాడు. అదే యేమో అతనిలో విశేషం.

తన యింటిముంగుకు వచ్చాడు. ఇంటిప్రక్క వేపచెట్టు నీడలో ఎవడో కుర్రాడు యేడుస్తూనుంచున్నాడు. కొంచెం దూరంగా ఉన్న యింట్లో మొగుడూ పెళ్లాలు దెబ్బలాడుకుంటున్నారు. ఇద్దరికేకలూ కూడా వినిపిస్తున్నాయి, సుస్పష్టంగా, భయంకరంగా ఎన్నికల ప్రచారం చేసే 'లౌడ్‌స్పీకర్ల' గొంతుకలాగ.

వాళ్ళు వాళ్ళ మనోవికారాల్లో తమ దాంపత్యాన్ని, మానవత్వాన్ని, చుట్టూ ఉన్న ప్రజల్ని, ఆఖరుకి పుట్టి పెరిగిన జీవిత వాతావరణమే విస్మరించినట్లు కనపడుతూంది.

షేరాలీ తలెత్తి అటువైపు ఓసారి చూశాడు. మళ్ళీ తలదించుకుని ఇంటి గుమ్మంలోకివచ్చి తలుపు తట్టాడు. తలుపు తెరవడంతోనే గూట్లోనుంచి బయటపడిన కందిరీగల్లా, ఇద్దరుపిల్లలు విసురుగా పైకివచ్చి "బాబా, బాబా" అంటూ అతని రెండు కాళ్ళూ పట్టుకున్నారు. వాళ్ళిద్దరినీ వెంటబెట్టుకుని లోనికిపోయాడు.

వీధిలో దంపతుల కేకలు యింకా వినపడుతూనే యున్నాయి. ఆ కేకల మధ్యనుండి అప్పుడప్పుడు సన్నటి రోదన కూడా వెలువడుతూంది. షేరాలీ లోపలనుండి పైకివచ్చాడు. ఇంటిరాట్టలకు కట్టిన మేకపిల్లలు అదోలా చూస్తున్నాయి అతని వైపు. చెట్టుక్రింది కుర్రాడు అలా యేడుస్తూనే ఉన్నాడు. ఎదురుగుండా ఉన్న రెండు మూడు యిళ్లు తలుపులు మూసుకొన్నాయి.

ఏడుస్తూ ఉన్న ఆ కుర్రాడివైపు షేరాలీ ఓసారి చూశాడు. వాడు ఆ వీధికి చెందినవాడు మాత్రం కాదని అతడు గ్రహించాడు. దగ్గరిగా వెళ్ళాడు. కుర్రాడు ఏడుపు స్థాయిగా హెచ్చించాడు. షేరాలీ యేమడిగినా వాడిదగ్గరనుంచి యేడుపే సమాధానం. మరో మాటలేదు. ఏదో అర్థంలేని మాటలు చెబుతూ, బుజగిస్తూ ఇంట్లోకి తీసుకుపోయాడు. ఒక్కంతసేపు మాత్రమే ఇంట్లోనుండి ఆ కుర్రాడి యేడ్పు వినవచ్చింది.

షేరాలీ తనబట్టలు మార్చుకుని కుర్రాణ్ణి ఎత్తుకుని బయలుదేరాడు. ఆ కుర్రాడెవరో, ఏమిటో అతనికి ఏం తెలియదాయె. కొత్తగావచ్చిన ఆ ఉద్యోగస్తుని తాలూకేమో అనుకుని తిన్నగా అతనియింటికి

తీసుకపోయాడు. అతడు ముద్దొస్తున్న ఆ కుఱ్ఱాడి బుగ్గమీద ఓ చిటుక వేసి "నా తెలూపుకాదు" అంటూ సమాధానం యిచ్చాడు ముక్తసరిగా.

"ఎవరిపిలాడయి ఉంటాడు బాబూ?" అంటూ షేరాలీ అడిగాడు. ఏమిచెపితే తనకేమి పని తగులుతుందో అనే బెంగతో, తనకు తెలీదని చెప్పి, ఇంట్లోకి పోయాడు. కొంత సహాయం చేస్తాడేమో నన్న ఆశతో కాబోలు షేరాలీ కొంతసేపు అచ్చట నిలబడాడు. కాని యింట్లోకి పోయిన పెదమనిషి యిదేం పట్టించుకున్నట్లు కనపడక పోవడంవల్ల, మళ్ళీ అక్కడనించి తన బరువైన పాదాలను సూదులాంటి చిన్న చిన్న రాళ్ళమీద వేసుకుంటూ వెళ్ళాడు. రెండు మూడు యిళ్ళ వాకబు చేసుకుంటూ వచ్చాడు. అందరూ ఒకటే ధోరణిలో ఉన్నారు. ఈ ప్రవర్తన అంతా షేరాలీకి విచిత్రంగా కనిపించింది.

ఎవరూగూడా ఆ కుఱ్ఱాడు యెవరో, ఏమిటో అన్న ఆందోళనే కనపరచలేదు. ఇదంతా యింటి అరుగుమీద నిలబడి కళ్ళజోడు మధ్యనుంచి చూస్తూన్న పంతులు "తీసికెళ్ళి పోలీసుస్టేషనుకు వప్పజెప్పవోయి సాయిబూ. ఎందుకు నీకీ అనవసరపుశ్రమ. వాళ్ళే చేసుకుంటారు యీపనంతా" అన్నాడు.

షేరాలీ మాట్లాడకుండా ఆ కుఱ్ఱాణ్ణి తీసుకుని తనయాత్ర సాగిస్తున్నాడు. ఆ పిల్లాడు బెదురుగా అందరివైపు చూడడం తప్పితే, యింకేవిధమయిన సహాయం చేయలేకపోతున్నాడు. షేరాలీకి సందుమలుపు తిరిగి రెండిళ్ళు దాటాడు. షేరాలీ వెనుకనుండి యిద్దరు స్త్రీలు "హరినాయనా! ఎక్కడికి పోయావురా, బాబూ!" అంటూ పరిగెతుతూ వచ్చారు. షేరాలీ వెనక్కి తిరిగాడు. పిల్లాడుకూడా "అమ్మా అంటూ ఒకామె మీదకు ఒరిగాడు. "ఈ పిల్లాడు మీవాడేనా"? అంటూ షేరాలీ వాడి బరువు వదుల్చుకున్నాడు. మాట్లాడకుండా ఆ స్త్రీలు పిల్లాణ్ణి ఎత్తుకుని ముఖం మీద ముసుగులు ముందుకు లాగుకుని చల్లగా యింట్లోకి జారుకున్నారు.

షేరాలీ వెనుదిరిగి యింటిముఖం పట్టాడు. ఏదో ఆలోచిస్తూ యింటికి చేరాడు. అతని కోసం ఎదురు చూస్తున్న పిలలు "నాన్నా, నాన్నా" అంటూ వాకిట్లోనే అతన్ని చుట్టు ముట్టారు. ఆనందంతో యిద్దరినీ చెరో చేత్తో పట్టుకుని యిటూ, అటూ ఊగుతూ షేరాలీ యింట్లోకిపోయి చతికిల బడాడు. ఇంటిల్లో వాళ్లంతా అతనిచుట్టూ చతికిలబడారు.

కన్నాలుపడ్డ యింటి కప్పునుండి వెలుగు ప్రసాదిస్తున్నాడు సూర్యుడు. కోతులో, యెలకలో, యింటిమీద పెంకులు కదుపుతున్నాయి. ఎండగాడుపు దారుణంగా కొడుతూంది బయట.

"నాన్నా పండుక్కి బట్టలు తేవూ" అంది షేరాలీ కూతురు. ఏంపండుగన్నట్లు తలెత్తి చూశాడు. "రేపు రమ్జాన్ కాదా" అంది ఆపిల్ల ఆనందంగా. "అలాగా" అన్నాడు పిలలవైపు చూస్తూ.

తనకు పండుగని తెలీనందుకు చాలా ఆశ్చర్యపడ్డాడు. ఆవూళ్ళో తనవాళ్ళు నలుగురూ వున్నప్పుడు ఎంత ముందుగా పండుగ సంగతి తెలిసేది! ఎంత ఆనందంతో పండుగ కొరకు వేచి ఉండేవాడో, కొంత వెనుదిరిగి ఊహించుకున్నాడు.

"ఏం బట్టలు కొంటావు, నాన్నా?" అని మళ్ళీ వినిపించింది షేరాలీకి. పిల్లలంతా తలో వేపు మూగారు. కొడుకు అవస్థ గ్రహించిన ముసిలివాడు "ఉండండర్రా, తెస్తాడు లెండి, సాయంత్రం" అంటూ ఒక కేక వేశాడు. పిలలంతా సింహగర్జనకి భయపడి పరుగెత్తే లేళ్లలాగ చెల్లాచెదరయ్యారు

షేరాలీకి ఏం తేవాలో, ఎలా తేవాలో, యేమీ బోధపడలేదు. ఇంట్లో తిండి జరగడమే పెద్ద ఘనకార్యంలా ఉంది.

"పాపం, పిలలు వాళ్ళకేమి తెలుస్" అనుకున్నాడు మనస్సులో షేరాలీ.

"రేపేనాన్నా పండుగ. కొత్త బట్టలు లేకపోతే యెలాగ?" అన్నారు పిలలు మళ్ళీ దూరాన్నుంచే. బూబమ్మ ముసుగు కొంత ముందుకు లాగింది.

"ఇంకెప్పుడు తెస్తావునాన్నా? ఎప్పుడు కుడుతారు?" అని కొసరాగ ధోరణిలోపడారు.

"నాయనా, ఎలా ఓలాగ కాస్తచూడు మరి. పాపం పిలలు; యేం చేస్తాము." అన్నాడు ముసలివాడు తన డబ్బైయేళ్ళ జీవితము అవలోకిస్తూ. షేరాలీకి ఏం చెయ్యాలో బోధపడలేదు. సరికదా ఊహించనైనా లేకపోతున్నాడు.

వీధిలోని మేకపిల్ల ఓసారి అరిచింది అయోమయంగా.

షేరాలీ నల్లగా మసిబారిన తుండుగుడ్డ తలకు చుట్టుకుంటూ బయలుదేరాడు. ఇంట్లో వారంతా అతని వైపే చూస్తున్నారు. వీధిలోపడి ఏనుగులా అడుగులో అడుగు వేసుకుంటూ పోతున్నాడు ఆ యెండలో. బ్రహ్మాండమయిన సుడిగాలి లేచింది. ప్రక్కనున్న చెత్త, ఎండిన ఆకులు ఓ పెద్ద సంభంలా, తిన్నగా ఆకాశంలోకి తీసుకుపోయింది. పరిసరప్రాంతమంతా ధూళితో నిండిపోయింది. ఆ జంఝామారుతం అలా ప్రయాణం చేస్తూ పోతూంది. ఆ వాయువు బారినుండి బయటపడ్డ ఆకులన్నీ తమాషాగా తల్లక్రిందులవుతూ క్రిందికి దిగుతున్నాయి.

షేరాలీ నఖశిఖపర్యంతం ధూళితో నిండిపోయాడు. కళ్ళు నులుముకుంటూ నడుస్తున్నాడు. బజారులో ప్రవేశించాడు.

వడ్డీకి డబ్బుయిచ్చే పంజాబు సింహం, సర్దార్ షేర్ సింగ్ ఏవో చిట్టాలు సరిదిద్దుకుంటున్నాడు. రాసిన లెక్కలే రాస్తున్నాడు. ఓకంటితో దారంటపోయే వాళ్ళందరినీ చూస్తున్నాడు: హఠాత్తుగా తనవద్దకు వచ్చిన షేరాలీని చూడగానే చిన్న మందహాసం చేస్తూ,

"ఏమండోయి, నవాబుగారు! ఇలా దయ చేశారు." అన్నాడు.

"తమవద్దకే" అన్నాడు షేరాలీ ఓ సలాంకొట్టి.

"రండి. కూర్చోండి" అన్నాడు. మళ్ళీ చిట్టాల్లో నిమగ్నుడయ్యాడు.

"ఆమధ్య మీరు నాతో చెప్పారుగా" అన్నాడు షేరాలీ నీళ్ళు నములుతూ.

"అవునవును. ఏం?"

"ఏం లేదు. దాన్ని తమ కిచ్చేద్దామని"

"మరి యివ్వనన్నావు కాదుటోయి."

"ఇచ్చేస్తాను బాబూ, తమకు కావలిస్తే"

"ఇప్పుడు నాకు ఆ మేక అంత అవసరం లేదు. మరోటె బేరం చేసేశాను."

"ఆహా! అలాగా" అని ఊరుకున్నాడు షేరాలీ.

"ఇంకా పూర్తిగా కొనెయ్యలేదనుకో, బేరం మాత్రం అయింది."

"నా మేక చాలా మేలురకం అండి. ఒకచూలికి మూడుపిల్లల్ని పెడుతుంది. పాలుకూడా బాగా ఇస్తుంది. తమకు వేరే చెప్పాలేమిటి లెండి"

"ఆలోచించడానికేముంది గాని, ఎంతికిస్తావు?"

"తమరిదివరలో యిస్తానన్న ధర ఇప్పించండి. నేనసలు అమ్ముకుందామనుకోలేదనుకోండి. ఏమి చెయ్యాలి. పరిస్థితులిలా వచ్చాయి?"

"ఇదిగో చూడు. అధర! ఆ బేరం, ఆ వేళే పోయాయి. పాతిక రూపాయలు యిస్తా. అంతకన్న ఎక్కువ లేదు." అన్నాడు దృష్టంతా చిట్టలమీదే ఉంచి.

షేరాలీకి కాస్త కష్టం అనిపించింది. మనస్సులో బాధ, కోపం ఒక్కుమ్మడిగా వచ్చాయి. ఏమీ చెయ్యలేని తన అసహాయతకు చిహ్నంగా కళ్ళు చెమ్మగిల్లాయి.

"ఈ పదిరోజులకు ఇంత తేడాయేనా? కాస్త న్యాయం ఆలోచించండి."

"ఆలోచించడానికేముందోయి. ఇదంతా వ్యాపారం, వ్యాపారం అంటేనే అంత. ఏరోజు ధర ఆరోజునే. నీకు మరోపది ఎక్కువ యిస్తానంటే నువ్వ్యాగికే. పోనివ్వు?"

"అది నేడో రేపో యీనుతుంది బాబూ. చాలా బాగా పాలుకూడా యిస్తుందండి. అలా కావివాడు మీ డబ్బు మీకిచ్చి నా మేకను నేతోలుకుపోతాను." అన్నాడు, షేరాలీ ధైర్యంతో.

"అవన్నీ చూచుకునే పాతిక ఇస్తానంటూంట. అంతకంటె ఎక్కువ యెవరినా యిస్తే అమ్ముకో వోయి పాపం!" అన్నాడు తేలికగా.

"అయిదురూపాయిలు ఎక్కువ ఇప్పించండి చాలు."

"అబ్బె అంతకు ఎక్కువలేదు. తర్వాత నీ యిష్టం" అన్నాడు సర్దారుజీ.

"తమలాంటి గొప్పవాళ్ళకి యీ అయిదు రూపాయిలు లెక్కేమిటి చెప్పండి, పదిరోజుల క్రితం తమరిస్తానన్నదేకదా ముప్ఫయి అయిదు రూపాయిలూను."

# ధర్మవ్యాధుడు

"ఆరోజే నువ్వు ఆ మేస్త్రీపని ఉంటే ఎంత బాగుండిపోను. ఆరోజూ ఆరోజే. ఈరోజూ ఈరోజే తెలిసిందా?" అన్నాడు షేరలీవైపు చూస్తూ.

షేరాలీకి యేం మాట్లాడడానికి తోచడం లేదు. ఒకమూల బంగారం లాంటి పెళ్ళాం యింకో ప్రక్క పిల్లలూ, పండుగానూ "పిల్లలు, పిల్లల్లా ఉంటారా? ఇంకి వాళ్ళ సరదా లెప్పుడు? మనపర్రిదం. బాగా ఇలా ఉండేవే" అనుకున్నాడు మనస్సులో.

"అయితే తీసుకోండి. సాయంత్రంగాని, రేపు ప్రొద్దునగాని మీయింటికి తోలేస్తా" అన్నాడు.

"దానికేం లేతయ్యా. నువ్వీ పూటిడివి యెక్కడికి వెళతావుగనుక. అంతవసరం లేకపోవడానికి. పాకీ పానే పోవన్నావు" అన్నాడు తన తెలివికి తనే సంతోషిస్తూ.

"ఆ డబ్బిప్పిస్తారా?"

"ఇప్పుడే కావాలా యేమిటి? అలా చెప్పవేం మరి?" అంటూ పెట్టెతలుపు తీసి లెక్కపెట్టి డబ్బు ఇచ్చాడు.

ఓసారి, పెట్టెలో మూలుగుతున్న డబ్బువైపు అసూయతో చూశాడు షేరాలీ. అతడిచ్చిన డబ్బు జేబులో తోసుకుని, సర్దారుజీకి వందనాలు తెల్పుతూ మెల్లగా దిగాడు. సర్దారుజీ సంతృప్తితో మందహాసం చేస్తూ ఓసారి షేరాలీవైపు చూచాడు. షేరాలీ ప్రపంచంతో సంబంధం లేనట్లు నడుస్తూపోతున్నాడు.

"ఏమండోయి నవాబుగారూ! పండక్కయినా మా వేపు కన్నెత్తిచూడం మానేశారు?" అంటూ వినబడింది షేరాలీకి వెనకనుండి. అతడు వెనుదిరిగి చూచాడు. కుట్టుమిషను ప్రక్క కూర్చున్న దర్జీ ఓ సలాం విసిరాడు. షేరాలీ అతని కొట్టుకు వెళ్ళాడు. "నాకు యిలా కూర్చున్నపళంగా బట్టలు కుట్టయ్యాలి. "ఏం" అంటూ చూచాడు.

"తప్పకుండా. తమరు బట్టలు ఇప్పించండి ముందు" అన్నాడు దర్జీ.

"నువ్వు కుట్టి ఇచ్చేంతవరకూ ఇక్కడే కూర్చుంటానుసుమా!" అన్నాడు నవాబుగారు నవ్వుతూ.

"సరిపోయిందండి! మీరలా కూర్చుండగానే కుట్టియిచ్చేస్తా. పోనీ యిదివరకులాగ యీ పండుగకి యేమన్నా గిరాకీ యున్నా? ఉన్న వాళ్ళంతా ఊరొదిలిపోయారాయె. కలకలలాడే అంతనుండికి. మహా ఉంటే, యీ నిగర మీరూ. అచినగ ఇఒహింగారు. పోనే స్టేషనుదగర జట్కాబండి అహమ్మదేగా? ఆ జట్కా బండివాడిపాటు తెలివితేటలు లేకపోయాయి వాళ్ళందరికీని" అన్నాడు దర్జీ తన స్వంతవస్తువేదో పోయినట్టు బాధపడుతూ.

షేరాలీ కూడా మౌనంగా, అతనితో ఏకీభవించాడు. అంతనుండి ఆలోచించకుండా అమాయకంగా యిళ్ళూ వాకిళ్ళు. స్నేహితుల్ని వదిలిపోవడం ఎంతో తెలివితక్కువ పనని అతని అభిప్రాయం. అలాంటి అవసరంలో ఉన్న వాళ్ళకి, తెలివితేటలూ, చదువు, జ్ఞానం సౌఖ్యం ఎప్పుడు ప్రసాదిస్తావో దేవా!- అంటూ హృదయపూర్వకంగా, అమాయకంగా, శూన్యంలోపడి ప్రమొక్కుతుంటాడు అనిర్వికార, నిరాకార, నిష్ప్రయోజనస్వామిని ఎప్పుడూ.

"అయితే బట్టలు తీస్కోండి. గబగబా పని మొదలెడతాను" అన్నాడు దర్జీ తన మిషనుమీదికి వంగి.

నలుగురు పిల్లలకు, పెళ్ళానికీ కూడా ఒకేలాంటి బట్టలు తీసుకునివచ్చాడు తిరిగి. దర్జీవాడు అతని సహాయకులు, ఆశ్చర్యంతో చూస్తున్నారతనివైపు. ఇదివరకెప్పుడూ షేరాలీ అటువంటి బట్టలు తొడుక్కో లేదు, కుట్టించుకోనూలేదు. వాళ్ళలా విచిత్రంగా చూడ్డం షేరాలీకి చాలా కష్టం కలిగించింది.

"అయినా పరిస్థితులు. మనమంతా పరిస్థితులకు దాసులం. వాటిని అనుసరించి నడుచుకోవాలి. ఇంత తక్కువ కాలంలో యేలాంటి దారుణ పరిస్థితుల నెదుర్కొవలసి వచ్చిందో, దాన్లోపడి మునగకుండా బయటపడి జీవితం సరిదిద్దుకోడం ఎంత కష్టమో తనే ఊహించలేదు. కొట్లు పెట్టుకుని కూర్చుని సంపాయించే వాళ్ళకేం తెలుసుంది. హఠాత్తుగా, కొట్లూ, యిల్లూ ఏ ఎల్లోవో కొట్టుకుపోతే, పెళ్ళాం పిల్లలతో బ్రతకమంటే తెలుసుంది" అనుకున్నాడు మనస్సులో.

"అయినా నవాబుగారూ అంతా, ఓలాంటి బట్టే తీసారేం?"

"ఆ! దానికేముంది లెండి. పిల్లలను కొట్టుకు తీసుకువచ్చి, వచ్చింది కొనివ్వలేని బీదవాడు, అందరికీ ఓలాంటిది కొనివ్వకపోతే, అందరినీ సంతృప్తిపరచే దెలాగ? అసలే మంచి, వచ్చిన బట్టలు తేలేదని మథన

పడే మనస్సులతో ఉన్నవాళ్లకి, వేరు వేరు బట్టలు తీస్తే. అది నాకు కావాలి. ఇది నాకు తేలేదు అని మరీ బాధపడుతూంటే మాకేదెలాగ? ఇప్పుడయితే అందరికీ ఒక రకం అని ఒకలేను కాచి ఒళ్లు సంతృప్తి పడేతాగు అంతే" అన్నాడు తేలికతో లేని నవ్వు తెచ్చుకుంటూ.

"పాత కొలత ప్రకారం కుట్టేయమంటారా?"

"అలా కాకపోతే రెండు మూడంగుళాలు ఎక్కువ ఉంచండి" అని మిషను పక్క చతికిల పడ్డాడు షేరాలీ.

అన్నట్టు ఇచ్చినట్టు కుట్టి ఇచ్చేదాకా కదలడని మిషనువాడికి తెలుసు. ప్రస్తుతం తను కుట్టే బట్టలు ప్రక్కకు పెట్టి, సాయిబుగారి బట్టలు కత్తిరించి కుట్టడం మొదలు పెట్టాడు.

మిషను పశ్చిమదేశస్థులు 'టాప్ డాన్సు' చేస్తున్నట్లు ధ్వని చేస్తూ, చలిస్తూంది.

షేరాలీ ఏదో ఆలోచిస్తూ కూర్చున్నాడు. వెలుతురు పోవడం చీకటి రావడం తటస్థించింది. షేరాలీ మాత్రం ఇదేమీ గమనించినట్లు లేదు. చల్లటి గాలి వీస్తూంది. కొట్టు ప్రక్కనున్న మురికి కాలవ నుండి కంపు మెల్లగానే వస్తూంది. ప్రక్క కొట్లన్నీ మూతలు పడ్డాయి.

తల మిషను పై పెట్టి, దర్జీ మాత్రం జోరుగా కుట్టేస్తున్నాడు. ప్రక్క కొట్ల తలుపులు మూసే చప్పుడు విని, తల పైకెత్తి "నవాబుగారూ, ఇంటికెళ్ళి భోం చేసి రండి, అంతలో పని పూర్తిచేస్తా" అన్నాడు.

"దానికేం లెండి. గబగబా కుట్టేస్తేయండి, పట్టుకుని ఒకసారిపోతా. మళ్లీ రావడం చికాకు. కష్టం కూడా" అన్నాడు కాలం గమనించకుండానే.

అక్కడక్కడ ఒక్కొక్క కుట్టుపనికొట్టు, కిళ్ళీకొట్టు తప్పితే బజారులో అలికిడి లేదు. అప్పుడప్పుడు కుక్కల మొరుగులూ, మనుషుల వసలూ మాత్రమే వినిపిస్తూ కనిపిస్తున్నాయి. మూతపడిన బట్టల కొట్లో గడియారం పదికొట్టింది.

షేరాలీ దర్జీవైపు చూశాడు. దర్జీ బట్టమూట కడుతున్నాడు. షేరాలీ లేచాడు. మూటచేతికిచ్చాడు దర్జీ. జేబులోని చిల్లరతీసి లెక్కపెట్టి దర్జీకిచ్చి మెల్లగా మెట్లుదిగి వీధినపడ్డాడు. షేరాలీ. త్వరగానడచి యిల్లు చేరాడు.

వేపచెట్టు గాలికి కొత్త చప్పుడు చేస్తూ కొమ్మలు కదుపుతూంది. చుట్టూ ఉన్న యిళ్ళ తలుపులన్నీ మూసుకుని ఉన్నాయి. తలుపు సందుల్లోంచి దీప రేఖలు పైకి తొంగి చూస్తున్నాయి మబ్బుల్లోని తారకా కాంతిలాగ. కొయ్యకు కట్టిన మేకలు అరుస్తున్నాయి.

ఇంటి తలుపులు తెరుచుకుని కూర్చున్నారంతా అతని కోసం. త్వరగా బట్టలు తీసుకువచ్చిన తండ్రిని చూచి పిల్లలు కేరింతలు కొట్టారు. "నాకు కావాలి. నాకియ్యి" అంటూ అతని చుట్టూ ఎగురుతూ గంతు వేస్తున్నారు. ఆ బట్టలు ఒక్కొక్కళ్ళే ఒక్కొక్కటి తీసుకుని వంటికి అంటించుకుని ఆనందంతో కలయాలు తిరుగుతున్నారు. ముసలిది ముసలివాడు మురిసిపోయారు.

"అంతా అన్నాలు తిన్నారా?" అన్నాడు చొక్కా విప్పుతూ.

"ఆ, అంతా తిన్నారు. లే నాయనా వేగంగా రెండు మెతుకులు తినిపడుకో చాలా రాత్రిఅయింది" అంది ముసలితల్లి. పెళ్ళాం వంకాలే వెళ్ళాడు షేరాలీ వంటింటిలోకి ఉన్న కాటికి నడిపించింది. అన్నం ముందు కూర్చున్నాడు

వీధిలోనుండి దీనంగా, అవ్యక్తంగా, అస్పష్టంగా యేదో మూలుగు.

షేరాలీ వంగిన శరీరాన్ని తిన్నజేసి కూర్చున్నాడు.

ఇంటివెలుల పంతులు గొంతు సుస్పష్టంగా వినిస్తూంది ఎవరినో కసురుతున్నాడు. "రాత్రి పదకొండు గంటలకు అడుక్కోడం ఏమిటి? ఏమిటా వెధవ ఏడుపులూ, మూలుగులూను, ఛో" అంటున్నాడు విసురుగా. తలుపేసిన చప్పుడు.

మూలుగు, బిగరగా, దగరగా వినిపిస్తున్నది.

షేరాలీ ముద్దముట్టలేదు. రోదన వినిపిస్తూంది.

మనుష్యులమధ్య అరణ్యరోదన.

ఎడతెగకుండా, దీనంగా నీరసంగా వినిపిస్తోంది.

"అన్నం కలపండి" అంది షేరాలి పెళ్ళాం ముసుకు తగులు చేస్తూ. మాటాడకుండా లేచాడు షేరాలీ. ఎందుకో భోంచెయలేదా మెను. వేగంగా వెళ్ళాడు వీధిలోకి చీకట్లో అటూ యిటూ చూశాడు. మూలుగు వేపచెట్టు మూలనుండి వస్తూంది. అటు

# ధర్మవ్యాధుడు

అకుపచ్చగాను పడిపోయిన ఆకు లేదో వెతుకుతూ న్నట్టు. చెట్టు క్రింద ఓ ముసలా పక్కుందో గుడ్డలమూట మూటనుండి వినవస్తోంది మూలుగు హృదయాన్ని తాళ్ళుకట్టి లాగుతున్నట్లు.

"దీపం పట్టండి" అంటూ అరిచాడు. కూతురు దీపం పట్టుకొచ్చింది ఏళ్ళతో వ్రేలాడుతున్న ముసలమ్మ కనిపించింది గుడ్డపీలికల మూటలమధ్య.

"ఏం మామ్మా— ఎవరునువ్వు?"

"నేనా!" అంటూ తిరిగి అంది ముసలిది కష్టంతో? "నేనా ఎవరిని? నాకే తెలీదు. చావురాని ముసలి దాన్ని అంతే!" అంది ఎత్తివేతల క్రిందికి వాలుస్తూ.

"నీకెవరూ లేరూ?"

"ఎవరూ లేరు. లేకేం? అంతా ఉన్నారు ఈ చెట్టు" అంది రొప్పుతో.

"ఇంకా ఎన్నాళ్ళో యీ వెధవ బ్రతుకు. ఎవరు వాయినా నువ్వు? ఇంత ముసలితనంలో దిక్కూ మొక్కూ యేదో యీ బాధ" అంది.

ఆమె వయస్సు ఊహ కందదు. ఆమెను ఏం చెయ్యాలో షేగలీకి యేమీ తెలీటం లేదు. ఆమె అవస్థ చూస్తే కడుపు తరుక్కుపోతూంది. ఆమె ఆ చెట్టు క్రింద ప్రాణాలు వదులుతుందేమోనని భయమేసింది. ఆ చెట్టు క్రింద చచ్చిపోతుంది! తనకళ్ళ ఎదుట, తన యింటి ప్రక్క. ఎలాగ ఊరుకోవడం?

"జీవితపరిణామం ఇంతే కాబోలు?" అనుకున్నాడు లోలోపల.

"కాస్త తిండి పెట్టమంటావా? మామ్మా!" అన్నాడు.

"పోయే ప్రాణాలు నిలబట్టానికా? ఎందుకు నాయనా నీకీబాధ! నన్ను చావనీయి" అని గొణిగింది.

"పోనీ మాయింట్లో ఉండిపో, యింకెంతకాలం బతుకుతావు. ఇలా బలవంతంగా చావటమెందుకు?" అన్నాడు అప్రయత్నంగా.

"మీకందరికీ ఎందుకు నాబాధ చుట్టడం. పోతాయీ—ప్రాణాలుపోనీ" అంది.

"మాయింట్లో ఉండిపో. ఆఖరు రోజుల్లో యెందుకు నీకీబాధ" అన్నాడు మళ్ళీ. ఊరకుంది ముసలిది.

షేగలీ అలాగే నిలబడ్డాడు. చల్లగా వణికిస్తూ వీచింది గాలి. ముసలిది మళ్ళీ మూలిగింది.

"రా మామ్మ యింట్లోకి" అంటూ షేగలీ కూతురు ముసలిదాని చెయ్యిపట్టుకుని లేవదీసింది.

షేగలీ నిశ్చలంగా నిలబడ్డాడు.

రెండడుగులు వేశాక "చూడు మామ్మా! నేను మాత్రం హిందూనిగాదు మరోలా అనుకోకేం" అన్నాడు సంకోచంతో.

"తిండే లేనివాళ్ళకు యీ గొడవలన్నీ యెందుకు నాయినా!" నువ్వే ఓ దేవుడివి" అంది వంగి అడుగు లేస్తూ ముసలిది.

షేగలీ ఆ ముసలమ్మ చేతిని తన చేతిలోకి తీసుకొని మెల్లిగా నడుస్తున్నాడు. ముందు దీపం చూపుతూ కూతురు నడుస్తూంది.

మేకలు దీనంగా అరుస్తున్నాయి. వేపచెట్టు ఊగుతూనే ఉంది, గాలితో కబుర్లాడుతూ.

"పాపం! మేకల గొంతులు కోస్తున్నాడు కాబోలు కసాయివాడు!" అనుకున్నాడు పంతులు మనస్సులో.

(హిందీ కథకు అనుసరణ)